క్లుప్తంగా

విద్యార్థులకు ప్రోత్సాహకాలు



విరాళం అందిస్తున్న కనకరాజు

శ్రీకాకుళం కల్చరల్: బలగ మున్సిపల్ స్కూల్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రభాకర్‌నగర్ కాలనీకి చెందిన విశ్రాంత ప్రొఫెసర్ ఆరికతోట కనకరాజు రూ.10వేలు పారితోషికాన్ని అందించారు. టెన్త్‌లో ప్రతిభ కనపరచిన ఎం.కుసుమ, ఎ.పూజిత, జి.ధనుశ్యలకు ప్రశంసా పత్రాలను అందించగా, సోషల్ ఉపాధ్యాయుడు జగదీష్ సోషల్ విభాగంలో ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున పారితోషికం అందించారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, హెచ్‌ఎం రామనాథరావు తదితరులు పాల్గొన్నారు.

సైనికుల సేవలపై రచనలకు గుర్తింపు



విశ్వభారత్ వీర పురస్కారం అందుకుంటున్న అమ్మోజీ

రణస్థలం: సాహిత్యం, సామాజిక సేవా రంగాల్లో విశిష్ట కృషి చేస్తున్న రచయిత్రి, మహిళా పోలీసు బమ్మిడి అమ్మోజీకి ప్రతిష్టాత్మక విశ్వభారత్ వీర పురస్కారం లభించింది. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్, సినీ నటి జయలలిత, విశ్వభారత్ చైర్మన్ బలివాడ రమేష్‌లు ఈ అవార్డును ప్రదానం చేశారు. దేశ భక్తి, సైనికుల త్యాగాలపై ఆమె రాసిన కథనాలు, సమాజ సేవా కార్యక్రమాల్లో చూపిన అంకితభావం గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

వచన కవిత పోటీలు

శ్రీకాకుళం కల్చరల్: తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని యువ రచయితల వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వచన కవిత పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తంగి ఎర్రమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు భాష ఔన్నత్యం అనే అంశంపై 30 లైన్ల నిడివితో కవితను రాసి ఆగస్టు 25వ తేదీలోగా 98665 54822 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించాలని కోరారు. 18 నుంచి 50 ఏళ్లలోపు వారు అర్హులని పేర్కొన్నారు.

సంపత్ వినాయక స్వరపుష్పం సీడీ ఆవిష్కరణ

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని గైనేటివీధిలో ఉన్న సంపత్ వినాయకుని ఆలయంలో సంపత్ వినాయక స్వరపుష్పం సీడీని ఎమ్మెల్యే గొండు శంకర్ శనివారం ఆవిష్కరించారు. ఆరు భక్తి గీతాలను లంక దుర్గాప్రసాద్ రచించగా, గాయకుడు భారతీరమేష్ స్వరకల్పనలో గీతాలను ఆలపించారు. బాబూలాల్ హిరావత్, మీనాదేవి హిరావత్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఈ సీడీని రూపొందించారు. కార్యక్రమంలో ద్వారపు అజిత్‌కుమార్, హిరావత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఒత్తిడితో సమస్యలు



ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తున్న గణేష్

శ్రీకాకుళం కల్చరల్ : ప్రతిమనిషి ఒత్తిడికి లోనై ఆరోగ్యాలను పాడుచేసుకుంటారని, దానిని అధిగమించడానికి సులభమైన మార్గాలు అనేకం ఉన్నాయని మౌంట్ ఆబూకు చెందిన మోటివేషనల్ స్పీకర్ కారపు గణేష్ అన్నారు. శ్రీకాకుళం మండలవీధిలోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒత్తిడిని అధిగమించేందుకు ధ్యానం, లాఫింగ్ థెరపీ వంటివి చేయాలన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు జ్యోతి, సరళ, ఉషా, శోభ తదితరులు పాల్గొన్నారు.

నమో వేంకటేశాయ



శ్రీకాకుళం కల్చరల్: జిల్లా కేంద్రంలోని చిన్నబజారులోని దూదివారి వేంకటేశ్వర ఆలయంలో శనివారం స్వామివారిని తులసి మాలలతో అలంకరించారు. అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో స్వామికి అష్టోత్తర శత నామాలతో అర్చనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు.



పరుగు సాధనలో యువత

గెలుపుపొందు వరకు.. అలుపులేదు మనకు!

- రక్షణ శాఖలో ఉద్యోగాలకు యువత కసరత్తు
- స్వచ్ఛందంగా ఉచిత శిక్షణ ఇస్తున్న విశ్రాంత ఆర్మీ కమాండో



యువతకు మెలకువలు నేర్పుతున్న సాయిరాం

జి.సిగడాం: దేశరక్షణకు సేవ చేయడానికి యువత సన్నద్ధమవుతున్నారు. త్వరలో కాకినాడలో జరిగే అగ్నివీరుల ఆర్మీ ర్యాలీలో అదృష్టం పరీక్షించుకునేందుకు చెమటోడ్చుతున్నారు. ఇదే సమయంలో వీరికి మనోధైర్యాన్ని ఇచ్చేందుకు కొందరు విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు ముందుకొస్తున్నారు. అలాంటి వారిలో జి.సిగడాం మండలం పెంట గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ కమాండో మక్క సాయిరాం ఒకరు. తన గ్రామంలో నెల రోజులుగా యువతకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. ఉద్యోగమే లక్ష్యంగా అనేక మెలకువలు నేర్పిస్తున్నారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన వందలాది మంది యువతకు ఇటీవల 1600 మీటర్ల పరుగు పోటీ ఏర్పాటు చేసి వారిలో ఉత్సాహం నింపారు. ఇక్కడ ఉచితంగా శిక్షణ ఇస్తున్నారని తెలిసి స్థానికులతో పాటు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన యువత ప్రతి రోజు వచ్చి మెలకువకులు పొందుతున్నారు. ప్రతిరోజూ ఉదయం 5 నుంచి 6.30 గంటల వరకు వివిధ రకాల శిక్షణ ఇస్తున్నారు. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా యువత కోసం సాయిరాం శిక్షణ ఇస్తుండటంపై సర్వత్రా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈయన 2021 నుంచి నేటి వరకు వేలాది మంది యువతకు దేశ రక్షణలో చేరేందుకు అవగాహనతోపాటు శిక్షణ ఇస్తుండటంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మాలాంటి వారికి వరం..



అగ్నివీరులుగా ఎంపికయ్యేందుకు సాయిరాం సార్ ఇచ్చిన సూచనలు, సలహాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఉచితంగా శిక్షణ ఇవ్వడం మాలాంటి పేదలకు ఎంతో వరం.

–బి.రవీంద్ర, సంకిలి

ఉచిత శిక్షణ



నేను దేశ రక్షణ విభాగంలో కమాండోగా పని చేశాను. నాలాగే ప్రతి యువత దేశరక్షణకోసం పాటు పడాలి. ఐదేళ్లగా యువతకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నాను. ఎటువంటి ఫీజులు తీసుకుంటా అన్ని మెలకువలు నేర్పుతున్నాను. ఇప్పటికే చాలామంది ఉగ్యోగాలు సాధించారు.

– మక్క సాయిరాం, విశ్రాంత ఆర్మీ కమాండో, పెంట గ్రామం

ఉద్యోగమే లక్ష్యం..



మాది సంతకవిటి మండలం మోదులపేట. ప్రతి రోజు ఉదయం 4.30 గంటలకు గేదెలపేట వస్తున్నాం. సాయిరాం సార్ సలహాలు, సూచనలు తీసుకుంటున్నా. ఉద్యోగం సాధించడమే నా లక్ష్యం.

– వి.అనంతరావు, మోదులపేట, సంతకవిటి మండలం

ఫీజు లేకుండానే..



నేను ఎస్ఎస్‌సీలో పోలీస్‌గా ఎంపికయ్యాను. ప్రతి రోజు ఉదయం 5 నుంచి 7 గంటల వరకు పరుగు, లాంగ్ జంప్‌లో శిక్షణ పొందుతున్నాను. ఎటువంటి ఫీజు లేకుండా ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు.

– లెంక హైమావతి, సీతంపేట, జి.సిగడాం మండలం

సూచనలు పాటిస్తూ..



నేను, మా తమ్ముడుఅగ్నివీరుల ఉద్యోగాల కోసం ఎంపికయ్యాం. కాకినాడలో పరుగు పందెం ఉంది. మా గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ కమాండో సాయిరాం సూచనలు తీసుకుంటున్నాం.

– లావేటి తేజ, పెంట, జి.సిగడాం మండలం

ఆదిత్యుని సన్నిధిలో విజిలెన్స్ కమిషనర్



పునేఠాకు జ్ఞాపిక అందజేస్తున్న ఈవో తదితరులు

అరసవల్లి: ప్రత్యక్ష దైవం అరసవల్లి సూర్యనారాయణ స్వామిని రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా శనివారం దర్శించుకున్నారు. ఆలయ ఈవో కె.ఎస్.వి.డి.వి.ప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకుల బృందం వేదమంత్రోచ్చారణల నడుమ సంప్రదాయ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. ఈ సందర్భంగా పునేఠా మాట్లాడుతూ.. గతంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్నప్పుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసినప్పుడు కూడా ఆదిత్యుని దర్శించుకున్నానని.. స్వామి వారి దర్శనం ఎంతో ప్రశాంతంగా ఉంటుందన్నారు. అనంతరం ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో వేదాశీర్వచనాలను అందజేశారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో సాయి ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నకు విశేష పూజలు



మొండేటివీధిలో పూజలందుకున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: పీఎన్ కాలనీలోని నారాయణ తిరుమల కొండపై వెలసిన వేంకటేశ్వరుని ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మొండేటివీధిలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సుప్రభాతసేవ, అష్టోత్తర శతనామాలు, భక్తుల గోత్ర నామాలతో పూజలు జరిగాయి. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



సమావేశంలో మాట్లాడుతున్న జె.ఆర్.పురం సీఐ అవతారం

రణస్థలం: ప్రకృతి వనరులు అందరి సొత్తు అని, వాటిని పొదుపుగా వినియోగించుకోవాలని జె.ఆర్.పురం సీఐ ఎం.అవతారం అన్నారు. పైడి భీమవరంలో హరిత సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.హరిబాబు సారథ్యంలో హరిత సొసైటీ ద్వితీయ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న సంస్థలు చాలా అరుదని, ఈ విషయంలో హరిత సొసైటీ చేస్తున్న కృషిని అభినందించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని బాగా తగ్గించాలన్నారు. సమావేశంలో గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు బి.రామకృష్ణ, విశ్రాంత వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ ఇ.వి.రమణ, గేయ రచయిత బినాడ దుర్గాప్రసాద్, ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటీ యోగా అధ్యాపకులు జి.ఈశ్వరరావు, బుడుమూరు యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.మధుబాబు, సొసైటీ సభ్యులు ధనలక్ష్మి, సీహెచ్ త్రినాథ్, పి.తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ధర్మానను కలిసిన అదీప్‌రాజ్



ధర్మాన ప్రసాదరావుతో వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో–ఆర్డినేటర్ అన్నంరెడ్డి అదీప్‌రాజ్

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో–ఆర్డినేటర్ అన్నంరెడ్డి అదీప్‌రాజ్ శనివారం మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ గెలుపే ధ్యేయంగా సమన్వయంతో పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వి.స్వరూప్, జిల్లా అధ్యక్షుడు మార్పు పృథ్వీ, సభ్యులు ఎర్ర చక్రవర్తి, రాఘవరావు, రామరాజు, సత్యంనాయుడు, జోగారావు, హరిప్రకాష్, హరీష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల స్ఫూర్తి గౌతు లచ్చన్న



గాంధీ స్మృతివనంలో గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్/శ్రీకాకుళం పీఎన్ కాలనీ/శ్రీకాకుళం క్రైమ్: బలహీనవర్గాలు, కార్మిక, కర్షక ప్రజల గొంతుకుగా నిలిచి పోరాటాల బావుటా ఎగురవేసిన స్ఫూర్తిదాత సర్దార్ గౌతు లచ్చన్న అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గౌతు లచ్చన్న 116వ జయంతిని శ్రీకాకుళం శాంతినగర్‌కాలనీలో ఉన్న గాంధీ స్మృతివనంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాజాం మున్సిపల్ అధికారి జి.ప్రసాదరావు, ప్రొఫెసర్ విష్ణుమూర్తి, జామి భీమశంకర్, కొంక్యాన వేణుగోపాల్, విగ్రహదాత వంగా మహేష్‌దేవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర అధ్యక్షులు కొమ్ము రమణమూర్తి ఆధ్వర్యంలో లచ్చన్న జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ (క్రైమ్) పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లచ్చన్న చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు.

శ్రీకృష్ణుడు స్థితప్రజ్ఞుడు



వక్తను సత్కరిస్తున్న మందిరం సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకృష్ణుడు స్థితప్రజ్ఞుడని స్టేట్ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగి యర్నాగుల వెంకట రమణారావు అన్నారు. నగరంలోని ఉపనిషన్మందిరంలో 'శ్రీకృష్ణుడు–బ్రహ్మచారి' అనే అంశంపై శనివారం ప్రసంగించారు. అనంతరం వక్తను సత్కరించారు. కార్యక్రమంలో మందిర ప్రతినిధులు ఎస్.నారాయణమూర్తి, చాగంటి బాపయ్య, మురళీకృష్ణ, విశ్వేశ్వరరావు, రమణ, ఈశ్వరరావు, సంగమేశ్వరరావు, రామకృష్ణ, చంద్రరావు, సరస్వతి, నరసింహమూర్తి, బాబూరావు, పట్నాయిక్ తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ నిఘాలో జిల్లా కేంద్రం



అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టలో భాగంగా జిల్లా కేంద్రంలో బహిరంగంగా మద్యం సేవించేవారిపై పోలీసులు డ్రోన్‌తో ప్రత్యేక నిఘా పెట్టారు. ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పీఎన్ కాలనీ, బలగ, పాడుబడిన బంగ్లాలు, తోటలు, నాగావళి నదీపరీవాహక, నిర్మానుష్య ప్రదేశాలతో పాటు రూరల్ పరిధిలో పాత్రునివలస సమీప డెంటల్ కళాశాల, టిడ్కో కాలనీలో శనివారం డ్రోన్ ఎగురవేశారు. గంజాయి సేవించడం, పేకాట, ఈవ్‌టీజింగ్, చైన్‌స్నాచింగ్ తదితర కలాపాలపై డ్రోన్‌తో దృష్టిపెట్టారు.

–శ్రీకాకుళం క్రైమ్

గోకులకృష్ణా.. గోపాలకృష్ణా..

- ఘనంగా జన్మాష్టమి వేడుకలు
- వేణుగోపాలుడికి ప్రత్యేక అలంకరణ
- ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు



గుడివీధి ఉమారుద్ర కోటేశ్వరాలయంలో వేణుగోపాలునికి పూజలు



శ్రీకాకుళం కల్చరల్: గుడివీధిలోని ఉమారుద్ర కోటేశ్వర స్వామి దేవాలయంలో వేణుగోపాలస్వామికి పంచామృతం, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు.

- పొన్నాడ బ్రిడ్జి వద్ద ఇస్కాన్ జగన్నాథ మందిరంలో ప్రత్యేక భజనలు, కీర్తనలు ఆలపించారు. కోలాట బృందాల ప్రదర్శన, మావుడూరి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో నాద నీరాజనం, ఉట్టి సంబరం ఆకట్టుకున్నాయి. నగరంలోని జాయ్ కిడ్స్ స్కూలులో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపి, గోపికల వేషధారణలు అలరించాయి.
- కృష్ణాపార్కు కూడలి వద్ద శ్రీకృష్ణుని విగ్రహానికి పట్టణ యాదవ పెద్దలు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో కిల్లాన భోజ్‌కుమార్, కిల్లాన శ్రీనివాస్, గద్దిబోయిన కృష్ణయాదవ్, కళావేంకటరావు యాదవ్, కలగ గోపాల్, దాసరి రాము, రవి యాదవ్, బూర పాపారావు పాల్గొన్నారు.
- పీఎన్ కాలనీ నారాయణ తిరుమలలో సేవాభారతి నిర్వహణలో బాల గోకులం నిర్వహించారు. చిన్నారులకు క్విజ్, డ్రాయింగ్, సంప్రదాయ వస్త్రధారణ, సెమీక్లాసికల్, క్లాసికల్ డ్యాన్స్ పోటీలు జరిగాయి. బొంతావారి వీధిలోని కృష్ణార్జున మందిరంలో మిమిక్రీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చిన్నారులకు శ్రీకృష్ణుని వేషధారణ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. 80 ఫీట్ రోడ్డులోని బృందావనం ఫంక్షన్ హాలులో శ్రీకృష్ణుని లీలలపై ప్రసంగం, భజనలు జరిగాయి. నీరజ బృందం కోలాట ప్రదర్శన, శివశ్రీ నృత్య నికేతన్ విద్యార్థుల సంప్రదాయ నృత్య ప్రదర్శనలు, ఉట్టి సంబరం నిర్వహించారు.
- రణస్థలం: కోష్ట సమీపంలోని శ్రీకృష్ణ చైతన్య మఠం గోశాల రాధాకృష్ణ మందిరంలో జన్మాష్టమి వేడుకలు జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమాలు, ఉయ్యాలసేవలు, పుష్పాలంకరణ ఆకట్టుకున్నాయి. అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి సన్నిధిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.
- గార: జొన్నలపాడు కాలనీ సమీపంలోని బృందావనంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.



రణస్థలం: గోశాల రాధాకృష్ణామందిరంలో పూజలు చేస్తున్న భక్తులు



అరసవల్లి: అనివెట్టి మండపంలో కృష్ణాష్టమి పూజలు



శ్రీకాకుళం కల్చరల్:శ్రీకాంత్ బృందం ప్రదర్శన



శ్రీకాకుళం కల్చరల్: నీరజా బృందం కోలాటం



శ్రీకాకుళం కల్చరల్: ఇస్కాన్‌లో అలంకరణ



శ్రీకాకుళం కల్చరల్: ఊయలలో రాధాకృష్ణులు



శ్రీకాకుళం కల్చరల్: రాధాకృష్ణుల సందడి



శ్రీకాకుళం కల్చరల్: కృష్ణాపార్కు వద్ద శ్రీకృష్ణునికి పూజలు



శ్రీకాకుళం కల్చరల్: సేవాభారతి ఆధ్వర్యంలో కోలాటం



శ్రీకాకుళం కల్చరల్:శ్రీకృష్ణులు, రాధ వేషధారణలో చిన్నారులు



శ్రీకాకుళం కల్చరల్:రవీంద్రభారతి పాఠశాలలో ఉట్టి సంబరం



బొందిలీపురంలో శ్రీకృష్ణ మందిరంలో అలంకరణ



శ్రీకాకుళం కల్చరల్:హయాతినగరంలో శ్రీకృష్ణునికి పూజలు



కల్యాణ వెంకన్న ఆలయ కమిటీ సభ్యుల తిరువీధి



రణస్థలం: రాధాగోవింద మందిరంలో ప్రత్యేక అలంకరణలో రాధాగోవిందులు



ఎచ్చెర్ల: కొంగరాంలో ఉట్టికొట్టే వేడుకల్లో గ్రామస్తులు